17వ వసంతంలోకి సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 6 డిసెంబర్ 2023 | పేజీలు : 8

# కొత్తూర్‌లో హైనా దాడి - లేగదూడల మృతి

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు



కొత్తూరు,మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): కొత్తూరులో లేగదూడలపై చిరుత దాడి స్థానికంగా కలకలం రేపింది. ఈ మేరకు సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి. మిగతా 2లో

# ధాన్యం కోనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్05): రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుడా జిల్లాలో వరి ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వచ్చిన వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు తదితర అంశాలపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఖరీఫ్ సీజన్ వరి ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేకరించేందుకు రెండు రోజులలో జిల్లాకు కేటాయించిన 122 కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరం మేరకు గన్ని బ్యాగులు, తూకం యంత్రాలతో పాటు తేమను పరిశీలించే యంత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు వాహనాలను సిద్ధంగా ఉంచాలన్నారు. మిగతా 2లో

## వికారాబాద్ జిల్లా నేతకు

# అరుదైన గౌరవం...

- కొడంగల్ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్ రెడ్డిని సీఎంగా ప్రకటించిన అధిష్టానం
- రేపు సీఎంగా ప్రమాణాస్వీకారం చేయనున్న రేవంత్ రెడ్డి
- జిల్లా నేత రేవంత్ రెడ్డికి సీఎం పదవి దక్కడంతో హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు
- రేవంత్ రెడ్డి సీఎం కానుడటంతో జిల్లా అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశాభావం



తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎంపికైన ఎనుముల రేవంత్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్05): వికారాబాద్ జిల్లా నేతకు అరుదైన గౌరవం లభించింది.వికారాబాద్ జిల్లా కొడంగల్ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ కొత్త సీఎంగా ప్రకటిస్తూ పార్టీ ఆదిష్టానం మంగళవారం సాయంత్రం ప్రకటించారు. రేవంత్ రెడ్డి రేపు సీఎంగా ప్రమాణాస్వీకారం చేయనున్నారు.జిల్లాకు చెందిన నాయకుడికి సీఎం పదవి దక్కడంతో జిల్లా ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు.తమ జిల్లా నేత సీఎంగా కావడంతో వికారాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.సీఎంగా రేవంత్ రెడ్డి పేరు ప్రకటించడంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.వికారాబాద్, కొడంగల్,తాండూరు, పరిగిల్లో కార్యకర్తలు,నాయకులు,పార్టీ శ్రేణులు బణాసంచలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

**★రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇలా....**

అనుముల రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో 1968 నవంబరు 8న జన్మించారు. తల్లిదండ్రులు నర్సింహారెడ్డి, రాంచంద్రమ్మ. వనపర్తిలో పాలిటెక్నిక్ చేశారు. తొలుత 2002లో తెరాస (ప్రస్తుత భారాస)లో చేరారు. ఆ పార్టీలో కొంతకాలమే కొనసాగారు. ప్రత్యక్ష రాజకీయాల్లో తొలిసారి 2006లో జడ్పీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. తన సొంతూరైన కొండారెడ్డిపల్లి అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నా.. కల్వకుర్తి నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను కూడగట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి.. జడ్పీటీసీ సభ్యునిగా గెలుపొందడం విశేషం.అనంతరం 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబూబ్ నగర్ లో దాదాపు 100 ఓట్ల ఆధిక్యమున్న అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించారు.ఆ తర్వాత 2008లో రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి బరిలో దిగిన ఆయన.. కాంగ్రెస్ అభ్యర్థి గురునాథ్ రెడ్డిపై 6,989 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో 14.614 ఓట్ల ఆధిక్యంతో రెండోసారి అక్కడే ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తెలుగుదేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, శాసనసభా పక్ష నేతగా తెలంగాణ అసెంబ్లీలో బారాసకు వ్యతిరేకంగా పోరాడారు. 2017లో కాంగ్రెస్‌లో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ.. 2019 మే నెలలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి ఎంపీగా విజయం సాధించారు.2021లో పీసీసీ అధ్యక్షునిగా పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపును తీసుకువచ్చారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హెలికాప్టర్‌లో సుడిగాలి పర్యటనలతో నెల రోజుల్లో ఏకంగా 83 ప్రచార సభల్లో పాల్గొన్నారు.తన కొడంగల్ స్థానంలో గెలవడంతో పాటు పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా ప్రచారం చేసి కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించారు.

# ముఖ్యమంత్రి కానున్న మాడ్గుల అల్లుడు రేవంత్



తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎంపికైన ఎనుముల రేవంత్‌రెడ్డి

- గత రెండురోజులుగా ఉత్కంఠభరితంగా సాగిన ముఖ్యమంత్రి ఎంపిక
- కాంగ్రెస్ అధిష్టాన జోక్యంతో రేవంత్‌రెడ్డికే దక్కిన తెలంగాణ పగ్గాలు
- జడ్పిటిసి నుండి అంచెలంచెలుగా ముఖ్యమంత్రి స్థాయికెదిగిన పట్ల స్థానికంగా హర్షాతిరేకాలు
- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్వకుర్తి ప్రాంతం అభివృద్ధికి నోచుకుంటుందన్న ఆశాభావంలో మాడ్గుల మండల ప్రజలు



రేవంత్‌రెడ్డితో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి (ఫైల్ ఫోటో)

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి సోదరులైన అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, పారిజాతమ్మ దంపతుల కుమార్తె గీతరెడ్డిను వివాహమాడిన మాడ్గులకు అల్లుడైన ఉమ్మడి కల్వకుర్తి నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి చెందిన ఎనుముల రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అవకాశం దక్కడం పట్ల మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మిగతా 2లో

# డిసెంబర్ 16న వివేకానంద టాలెంట్ టెస్ట్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 05):శ్రీ రామకృష్ణ సేవా సమితి పద్మశాలిపురం వారి ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వివేకానంద టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం డిసెంబర్ 16 న నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు బొల్లా శ్రీనివాస్ తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల కు చెందిన 6 వ తరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా కోరారు. స్వామి

### జనవరి 12న బహుమతుల ప్రదానం :బొల్లా శ్రీనివాస్

వివేకానంద, రామకృష్ణ మఠాన్ని స్థాపించి 125 సంవత్సరాలు పూరైన సందర్భంగా స్వామి వివేకానంద మూర్తిని విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో " రామకృష్ణ మిషన్ (సాధుసంఘ ఆవిర్భావ గాథ) అనే పుస్తకంపై ఈ టాలెంట్ టెస్ట్ ను నిర్వహిస్తున్నారు. సాధుసంఘ ఆవిర్భావ గాథ పుస్తకాలను పద్మశాలిపురం ప్రభుత్వ పాఠశాలలో బొల్లా శ్రీనివాస్, గంజి వెంకటేష్ లు పంపిణీ చేశారు. ఈ టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థులకు నగదు పురస్కారాలు, స్వామి వివేకానంద సాహిత్యాన్ని బహుకరిస్తారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జనవరి 12 న బహుమతులు అందజేస్తారు. రిజిస్ట్రేషన్ ఫీజు : రూ. 30/- గా నిర్ణయించారు. మొదటి బహుమతి 12,500/-, రెండవ బహుమతి :. 7,500/-, మూడవ బహుమతి :. 5,000/-,ప్రోత్సాహక బహుమతులు రూ. 1,000/-లు(ప్రతి స్కూలుకు ఒకటి) ఇవ్వనున్నారు. వివరాలకు 9849172878, 9966263308 సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వం బస్సుల సమస్యలు పరిష్కరించాలని వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5) : ప్రభుత్వం బస్సుల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ చేవెళ్ల ప్రతినిధి శివ డిమాండ్ చేశారు. చేవెళ్ల ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో మంగళవారం బస్ డిపో కంట్రోలర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... చేవెళ్ల, శంకర్‌పల్లి, వికారాబాద్ రూట్‌లో బస్సులు సరిగాలేకపోవడం, సమయానికి రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా ఆయా గ్రామాలకు బస్సులు నడపకపోవడం వల్ల పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు సమయానికి తరగతి గదులకు చేరుకోలేకపోతున్నారన్నారు. విద్యార్థులు సాయంత్రం వేళలో ఇంటికి వేళ్లలంటే బస్సులు లేకపోవడంతో ఆలస్యంగా వెళ్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులు స్పందించి అధిక బస్సులు నడిపించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏబీవీపీ నాయకులు మహిపాల్, కిషోర్, విజయ్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి కానున్న మాడ్గుల అల్లుడు రేవంత్

***మొదటిపేజీ తరువాయి...*** గత రెండు రోజులుగా ఉత్కంఠభరితంగా సాగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేత, సి.ఎం ఎంపికలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతల మధ్య పోటీ నెలకొనగా చివరకు ఏఐసిసి అధిష్టానం జోక్యం చేసుకొని రేవంత్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర పగ్గాలు అందించడం పట్ల ఈ ప్రాంత ప్రజల ఆనందం అవధులుదాటింది. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన రేవంత్‌రెడ్డి 2006లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల జడ్‌పిటిసిగా గెలుపొందిన ఈయన 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్సీగా గెలుపొందారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నుండి 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ అసెంబ్లీ స్థానంలో పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి రావులపల్లి గురునాథ్‌రెడ్డిపై విజయం సాధించాడు. అదేవిధంగా 2014లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచి 2014 నుండి 2017మధ్య టిడిఎల్‌పి ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. అప్పటి పరిస్థితుల నేపధ్యంలో 2017 అక్టోబరులో టిడిపికి రాజీనామా చేసిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరి 2018లో తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. అనంతరం 2018 డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుండి పోటీ చేసి పరాజయం పొందిన రేవంత్‌రెడ్డి 2019 మే లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎంపీగా గెలుపొందారు. ఈ క్రమంలో 2021 జూన్ 26న రేవంత్‌రెడ్డిని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా జాతీయ కాంగ్రెస్ అధిష్టానంచే నియమితులై 2021 జూలై 7న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ సమక్షంలో టిపిసిసి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. కాగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవీర్భావ అనంతరం 2014 నుండి 2018వరకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటుకాకపోవడాన్ని సవాలుగా తీసుకున్న రేవంత్‌రెడ్డి టిపిసిసి చైర్మన్ హోదాలో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు పునరుజ్జీవం పోసేందుకు శాయశక్తులా కృషిచేశారు. అంతేగాకుండ ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ జోడోయాత్ర రాష్ట్రంలో విజయవంతమయ్యేందుకు రేవంత్‌రెడ్డి శ్రమించారు. ఈ క్రమంలో కేంద్ర, గత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ఈ యేడాది నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించడంలో రేవంత్‌రెడ్డి కీలకభూమిక పోశించారు. దీంతో రేవంత్‌రెడ్డి కృషిని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం మంగళవారం సాయంత్రం రేవంత్‌రెడ్డిని తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఎంపికచేస్తున్నట్లు ప్రకటించడంతో మండల వ్యాప్తంగా సంబురాలు అంబరాన్నంటాయి.రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### హైదరాబాద్ గోడి ఇండియాలో 31% వాటా పొందిన గ్రాఫైట్ ఇండియా

హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రాఫైట్ ఇండియా లిమిటెడ్, గ్రాఫైట్ ఎలక్ట్రోడ్లను ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ఉత్పత్తి చేసే సంస్థల్లో ఒకటైన గ్రాఫైట్ ఇండియా లిమిటెడ్, నగదు పరిశీలనతో నిశ్చయాత్మక లావాదేవీలోకి ప్రవేశించింది. గోడి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (గోడి ఇండియా) యొక్క కంపల్సరీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ షేర్లలో పెట్టుబడి కోసం రూ. 50 కోట్లతో కంపెనీలో 31% ఈక్విటీ వాటాను సొంతం చేసుకుంది.ప్రస్తుతం వెంచర్ క్యాపిటల్ ఫండ్ అయిన బ్లూ అశ్వ క్యాపిటల్ మద్దతుతో ఉన్న గోడి ఇండియా, ఎలక్ట్రిక్ వాహనాలు మరియు సూపర్ కెపాసిటర్ ఆధారిత శక్తి నిల్వ వ్యవస్థల కోసం స్థిరమైన బ్యాటరీల తయారీకి మద్దతుగా అధునాతన కెమిస్ట్రీలో నిమగ్నమై ఉంది. అధిక శక్తి సాంద్రత కలిగిన లిథియం-అయాన్ బ్యాటరీలతో పాటు, గోడి ఇండియా సోడియం అయాన్ మరియు సాలిడ్ స్టేట్ బ్యాటరీల వంటి అధునాతన సాంకేతికతలలో సాంకేతిక నైపుణ్యాన్ని అభివృఎద్ధి చేసింది.

# ధాన్యం కోనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

***మొదటిపేజీ తరువాయి...*** వచ్చిన ధాన్యాన్ని మిల్లులతో పాటు అవసరం మేరకు పరిగి, తాండూర్, కొడంగల్ లలో ఇంటర్మీడియట్ గోదాములను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ లేనందున వరి ధాన్యం సేకరణలో భాగంగా ప్రజాప్రతినిధులకు పూర్తి సమాచారం అందజేస్తూ, వారిని భాగస్వాములు చేయాలని అన్నారు. అన్ని రైస్ మిల్లుల వద్ద అవసరం మేరకు హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వరి ధాన్యం సేకరణతో పాటు గన్ని బ్యాగులు, ధాన్యం తరలించేందుకు వాహనాలు, ఇంటర్మీడియట్ గోదాములను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వచ్చిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నందున, ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా రైతుల నుండి ధాన్యాన్ని సేకరించాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు టోకెన్లు అందించి వరుసక్రమంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు వచ్చి విక్రయించుకునేలా చూడాలని అన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు త్రాగునీరు తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ వేగవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) లింగ్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, డి ఆర్ డి ఓ కృష్ణన్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శంకరాచారి, మార్కెటింగ్ ఎడి సారంగపాణి, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డికి వనస్థలిపురం బిఆర్ఎస్ శ్రేణుల శుభాకాంక్షలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తు ప్రజల మద్దతుతో మరోసారి ఎమ్మెల్యే గావిజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవిరెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అబివృద్ధి చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఎల్బీనగర్ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు కె. సంజయ్‌కుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్, నాయకులు గడల రాజునాయీ, గొర్రెకంటి వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

# దేవిరెడ్డికి అనిల్‌చౌదరి శుభాకాంక్షలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి గడ్డి అన్నారం మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్నాటి అనిల్‌చౌదరి శుబాకాంక్షలు తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవిరెడ్డిని కలిసిన అనిల్‌చౌదరి పుష్పగుచ్చాలు అందజేసి శుబాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ అంటే అభివృద్ది అన్న రీతిలో నియోజకవర్గంలోని కాలనీలకు మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా ఎల్బీనగర్‌లో ప్లై ఓవర్లు, స్కైవేలు, అండర్ పాస్‌లు నిర్మించి సులువైన రవాణా ప్రాంతంగా ఎల్బీనగర్‌ను తీర్చి దిద్దిన దేవిరెడ్డి నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఎల్బీనగర్ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా అనిల్‌చౌదరి ఆకాంక్షించారు.

## అప్పారెడ్డిపల్లి వార్డుసభ్యుడి తల్లి కాస లక్ష్మమ్మ మృతి

★మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మాడ్గుల జడ్.పి.టి.సి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతి వార్డుసభ్యులు కాస జంగయ్య మాతృమూర్తి కాస లక్ష్మమ్మ (80) మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల జడ్‌పిటిసి , రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి అప్పారెడ్డిపల్లికి చేరుకొని మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య , గ్రామ కోఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులతో కలిసి లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వార్డుసభ్యులు కాస జంగయ్య, కుటుంబీకులను జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కాస వెంకటేష్ కురుమ, ఉడుతల యాదయ్యగౌడ్, శ్రీనునాయక్ తదితరులున్నారు.

## కొత్తూర్‌లో హైనా దాడి – లేగదూడల మృతి

★సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు



కొత్తూరు,మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): కొత్తూరులో లేగదూడలపై చిరుత దాడి స్థానికంగా కలకలం రేపింది. ఈ మేరకు సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి. అటవిశాఖ షాద్‌నగర్ సెక్షన్ ఆఫీసర్ రవీందర్, బీట్ ఆఫీసర్ అజీజ్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ లభించిన పాదముద్రలు, దూడలను చంపిన తీరును బట్టి దాడిచేసింది చిరుత కాదని, హైనా అయివుండవచ్చని అటవిశాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిరుత దాడికి హైనా దాడికి తేడా ఉంటుందని, చనిపోయిన లేగ దూడలు పొట్ట భాగంలో ఒక వైపు మాత్రమే చీల్చినట్లుగా ఉందని తెలిపారు. చిరుత అయితే మెడ లేదా రెండు కాళ్ల మధ్యలో దాడి చేసి తింటుందని, చిరుత దాడిలో వాటి గోర్లు లేగ దూడకు ఇరువైపులా ఉండాలి కానీ ఒకే వైపు చీల్చినట్లుగా ఉందని చెప్పారు. లేగలపై దాడి చేసిన జంతువు ఏదైనా తొందరలోనే దానిని బంధించడం జరుగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



# కార్యకర్తలు అధైర్య పడొద్దు ఎల్లవేళాల అందుబాటులో ఉంటా...

### కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి





మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతున్న కేటీఆర్

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 5): బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడొద్దని, ఓడినా, గెలిచినా ఎల్లవేళాల అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆయన మాట్లాడారు. అదే విధంగా పట్నం నరేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని, అనుకోని పరిస్థితులు ఏర్పడితే తాను స్వయంగా వచ్చి అండగా నిలుస్తానని తెలిపారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనని ప్రజలకు ఎల్లవేళాల అందుబాటులో ఉండాలని సూచించారు. ఎన్నికల్లో ఓటమికి గల కారణాలు, మున్ముందు వచ్చే ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై కార్యకర్తలకు దిశ, నిర్దేశం చేశారు. ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేశారని, కొంత మంది అవకతవకలకు పాల్పడ్డారన్నారు. మద్దూర్‌లో కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నారని టైలర్ షాపుపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రతీ ఒక్కరికి తమ అభిప్రాయాన్ని తెలిపే స్వేచ్ఛ ఉంటుందని, ఇలాంటి దాడులకు పాల్పడటం సరైంది కాదన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల, కొడంగల్ నుంచి ముఖ్యమంత్రి పదవీ దక్కడంపై స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిపక్షంగా అధికార ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, చాంద్‌పాష, మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, బీఆర్ఎస్ నాయకులు టి.సాయిలు, మడిగే శ్రీనివాస్, విష్ణువర్ధన్‌రెడ్డి, సాయిలు, భీములు, ఎరన్‌పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా

- నేను ఓడిన కుంగిపోవడం లేదు
- నేను ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తిచేయాలి
- తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): తాండూరు ప్రాంతం ప్రజలకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,ఒడిపోయినంత మాత్రాన కుంగిపోవడం లేదని,ప్రజలు బాగానే సహకరించారని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వెల్లడించారు. తాండూరు పట్టణంలోని తన నివాసంలో మంగళవారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ గెలుపు,ఓటమి సహజమే అని ఇందులో పట్టుదలకు పోవడం,బాధ పడవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. తాండూరు నాది,చివరి రక్తబొట్టు వరకు తాండూరులోనే ఉంటానని, కార్యకర్తలు, ప్రజలు అధైర్య పడవద్దని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తు మనదేనని,ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలకు మరింత అందుబాటులో ఉండి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.తాండూరు ప్రాంతం ప్రజలు తనకు డెబ్భై ఎనిమిది వేల మంది ఓట్లు వేసి ఆదరించారని ఆయన వెల్లడించారు. తాండూరులోని తన ఇల్లును అమ్ముతున్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఆ ప్రచారాన్ని నమ్మవద్దని రోహిత్ రెడ్డి కోరారు. అంతకుముందు కార్యకర్తల సమావేశం నిర్వహించి,కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు:శ్రీశైల్ రెడ్డి,అప్పు,విజయ్,జుబేర్ లాలా,శ్రీనివాస్ రెడ్డి,నర్సిరెడ్డి, శ్రీనివాస్ చారి, నర్సింహులు,తదితరులు ఉన్నారు.

## మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన చామకూరను మర్యాదపూర్వకంగా కలిసిన పన్నాల కొండల్‌రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 05): మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన చామకూర మల్లారెడ్డిని ఘట్‌కేసర్ మండల బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని ఆయన నివాసానికి అవుశాపూర్ గ్రామ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి శాలువా, బోకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటుగా ఆయన తనయుడు డా.చామకూర భద్రారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ చైర్మన్ డొంకెని బిక్షపతిగౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ఎలుసాని ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, కొలిచెలిమే వీరేశం, కుశలవరెడ్డి, గ్రామశాఖ అధ్యక్ష,కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, నాయకులు కందకట్ల దయాకర్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలుగా గెలుపొందిన చామకూర, మర్రిలను కలిసిన కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 05): మేడ్చల్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డిలను ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని వారి నివాసాలకు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లిన వెంకట్‌రెడ్డి వారిని శాలువా, బోకే సత్కరించి అభినందిస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు ప్రధానకార్యదర్శి ఇడెం చంద్రశే ఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడి యాదిరెడ్డి, ఉపాధ్యక్షులు గంధమల్ల బాబురావు, షేఖ్‌గౌడ్, అల్లం శ్రీనివాస్, వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు హంచాటే సురేష్‌రావు, ఫణికుమార్, యంపి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



మాజీ మంత్రి మల్లారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్యరెడ్డిలు

మేడ్చల్, మేజర్ న్యూస్(డిసెంబర్ 5) : గత నెలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన రాష్ట్ర మాజీ కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని, మల్కాజ్‌గిరి బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన మర్రి రాజశేఖర్ రెడ్డిలను వారి నివాసంలో మంగళవారం మేడ్చల్ మండల ఎంపీపీ వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డబిల్‌పూర్ గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీతాభాగ్య రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, డబిల్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ వీర్లపల్లి రాజమల్లారెడ్డి, వీర్లపల్లి భాగ్యరెడ్డి, బీఆర్ఎస్ మహిళా నాయకురాల్లు మాజీ జడ్పీటీసీ జేకే శైలజహరినాథ్, సద్ది నిషితా రెడ్డిలు పాల్గొన్నారు.



మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

## రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రకటించడంతో సంబరాలు



కొడంగల్‌లో సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు

**కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 5):** కొడంగల్ ఎమ్మెల్యే ఏనుముల రేవంత్‌రెడ్డిని ఏఐసీసీ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర సీఎంగా ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం సాయంత్రం పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో ఈ ప్రాంతం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంగా రేవంత్‌రెడ్డి...హర్షం వ్యక్తం చేసిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.వినోద్‌కుమార్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 05): తెలంగాణ ముఖ్యమంత్రిగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని ఏఐసీసీ అధిష్టానం అధికారికంగా ప్రకటించడం పట్ల ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సూర్యప్రతినిధితో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపులో ముఖ్యపాత్ర పోషించిన రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. కష్టపడ్డ వారికే పదవులు వస్తాయని, దీనికి రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రకటనే నిదర్శనమని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీ పథకాలు పక్కాగా అమలవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చని బీఆర్ఎస్‌ను పాతరేసి కాంగ్రెస్‌కు పట్టం కట్టిన ప్రజలకు ఈ సందర్భంగా వినోద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే కాలె యాదయ్యకు అభినందనల వెల్లువ...

## -హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5) : అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల ఎమ్మెల్యేగా గెలుపొందిన కాలె యాదయ్యకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బీఆర్ఎస్ నాయకులు నా వెంటే ఉండి నా గెలుపుకు కృషి చేశారని, కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఏ సమస్య ఉన్న ప్రజలు తనను సంప్రదించాలని సూచించారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇచ్చిన చేవెళ్ల నియోజకవర్గ ప్రజలను



ఎప్పటికి మార్చిపోలేనని, ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని, వారికి ఎల్లావేళాల అందుబాటులో ఉంటానని తెలిసారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ మిట్ట వెంకట్‌రంగారెడ్డి, బ్యాగరి నర్సింలు, సర్పంచ్ మల్లారెడ్డి, డైరెక్టర్ వెంకటేష్, నాయకులు మద్దెల చింటూ, దర్శన్, మధుసూదన్‌రెడ్డి, రాము చేవెళ్ల, తల్లారం, పామెన, దామరిగిద్ద తదితర గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఎన్నిక హర్షదాయకం

**-అక్రమకేసులు,అనేక అగచాట్ల మధ్య రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పునరుజ్జీవం పోసిన ధీశాలీ రేవంత్ -రాష్ట్రవ్యాప్తంగా 64స్థానాల్లో కాంగ్రెస్ విజయం వెనుక రేవంత్‌రెడ్డి కృషి వుంది**

**-సి.ఎల్పీ నేతగా, సి.ఎంగా రేవంత్‌రెడ్డి ఎన్నిక హర్షధాయకం :యూత్ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా టిపిసిసి చీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డే అన్నివిధాలుగా సమర్థులని, ఏఐసిసి అధిష్టానం సూచనమేరకు ఆయనను కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేతగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా పార్టీ ఎమ్యెల్యేలంతా ఎన్నుకోవడం హర్షదాయకమని యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. అక్రమ కేసులు, జైలు జీవితం వంటి అనేక అగచాట్లను నిలదొక్కుకుని తెలంగాణలో కాంగ్రెస్‌కు పునరుజ్జీవం పోసిన ధీశాలి రేవంత్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. మాడ్గుల మండలం ఇర్విన్‌లో దళపతిగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 64మంది కాంగ్రెస్ ఎమ్యెల్యేలుగా గెలుపొందడంలో రేవంత్‌రెడ్డి కృషి ఎంతగానో దాగివుందన్నారు. మాడ్గుల మండల అల్లుడైన రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా అవకాశం దక్కడం మండల ప్రజలందరికి గర్వకారణమని దళపతిగౌడ్ పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎమ్యెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా రాబోవు రోజుల్లో మాడ్గుల మండలంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గం గతంలో ఎన్నడులేని విధంగా అభివృద్ధి చెందుతుందని దళపతిగౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## వీర్లపల్లి శంకర్‌కు క్యాబినెట్ హెూదా కల్పించాలి

**బిసిసెల్ మండల అధ్యక్షులు మంత్రిమల్లేష్**



కొందుర్గు, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 5 ) : షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్‌కు రాష్ట్ర క్యాబినెట్‌లు మంత్రి పదవి కల్పిందుకు అధిష్టానం కృషిచేయాలని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షులు మల్లేష్ కోరారు. మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అట్టడుగు స్థాయినుండి ఎమ్మెల్యే స్థాయికి తీసుకవచ్చారని, మంత్రి పదవి కల్పించెందుకు కాంగ్రెస్ పార్టీ అధిస్థానం కృషి చేయాలని పెర్కోన్నారు. గ్రామీణ స్థాయినుండి మండల స్థాయివరకు పార్టీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, నిరంతరం ప్రజల మద్యలో ఉంటూ గత ప్రభుత్వంపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకవచ్చారంటే కేవలం వీర్లపల్లి శంకర్‌తోనే సాధ్యం అయ్యిందని వివరించారు. బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రజలందరిని ఏకదాటిపై తీసుకవచ్చిన ఏకైక వ్యక్తి శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని పేర్కోన్నారు.

## సబితాఇంద్రారెడ్డి శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 05): మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుండి భారీ మెజార్టీతో విజయం సాధించారు. మహేశ్వరం,కందుకూరు రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ కాకి రవి ముదిరాజ్ మంగళవారం ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జనాభా అధికంగా ఉన్న మాదిగలకే ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి..

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ ముఖ్యమంత్రి పదవిని తమ మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకునికి ఇవ్వాలని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ చేసి నాయకులు కొక్కెర భూమన్న మాదిగ, ఇటుక రాజు మాదిగలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ లోని దేశో ద్ధారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదిగ సంఘాల నేత లతో కలిసి మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల పై మాట తప్పితే మాది గలందరం తీరగబడతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి పదవి ఇస్తామని దళితులను మోసం చేసినందున, కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యూటీ ముఖ్యమంత్రి కాకుండా, ముఖ్యమంత్రినే దళితులకు ఇవ్వాలని కోరారు. గత 30 ఏండ్లుగా ఎస్సి వర్గకరణ కోసం పోరాడుతున్న తమ ప్రధాన డిమాండ్ పై మొదటి అసెంబ్లీ సమావేశం లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. అఖిలపక్షంతో కాబోయే కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి, ప్రధాని మోడీపై ఒత్తిడి తేవాలని అన్నారు. రేవంత్ రెడ్డి చేవెళ్ల సభలో ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ ఆధారంగా ఎస్సీల రిజర్వేషన్ను 18% నికి పెంచాలని చెప్పారు. మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి దళితులను అభివృద్ధి చేయాలని అన్నారు.

## ప్రజాసేవ చేసే నాయకుడికే పట్టం కట్టిన ప్రజలు

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు శుభాకాంక్షలు**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 05):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు బీఆర్ఎస్ నాయకుడు సంకూరి జయప్రకాష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఓటమి ఎరుగని నాయకుడిగా, ప్రజా నాయకుడిగా పేరొందిన ప్రకాష్ గౌడ్ ఇంటి వద్ద రెండు రోజులుగా కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...తన విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రకాష్ గౌడ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజక వర్గంలోని ఏ నాయకుడికి ఇవ్వని అపూర్వ మెజార్టీని అందించి నన్ను ఆశీర్వదించారని, రానున్న ఐదేళ్ల కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుంటూ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. నాకు ఇంతటి భారీ మెజార్టీని అందించిన రాజేంద్రనగర్ ప్రజల రుణం జన్మలో తీర్చుకోలేనిదన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గద్దె సుధాకర్, సంకురి శ్రీకాంత్, అంజి , పాము చంద్రశేఖర్, కిషోర్, రంగ రవి , అనుదీప్ గౌడ్, గోవింద్ తదితరులు ఉన్నారు.

# ఓటమి ఎరుగని నేత సబితమ్మ

**-అహర్నిశలు ప్రజల కోసం పనిచేసే నాయకురాలు -మహేశ్వరంలో ఘన విజయం సాధించిన సబిత రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన యంజల అర్జున్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్05):ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఓటమి ఎరుగని నేతగా సబితమ్మ గుర్తింపు పొందారని, మహేశ్వరంలో అహర్నిశలు కష్టపడి అనేక అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్ననలు పొందిన నేత పి సబితా ఇంద్రారెడ్డి అని అన్నారు జల్ పల్లి యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్. మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళవారం సబితా ఇంద్రారెడ్డినీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ.మహేశ్వరంలో అనేక అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్ననలు పొందారని సబితమ్మకు ఓటమి లేదని అన్నారు.అభివృద్ధి ప్రదాతకే ప్రజలు పట్టం కట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయక్, బలగం సిద్దు, గంగా నాయక్, వీరేశం, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సబితాఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 5) : బీఆర్ఎస్ పార్టీ నుంచి మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డిని మంగళవారం డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, ఊరెళ్ల సర్పంచ్ ఎండీ జహంగీర్, దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా, కమ్మెట మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, ముడిమ్యాల సోసైటి డైరెక్టర్ మాధవ్‌రెడ్డి, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వికారాబాద్ కాంగ్రెస్ గెలుపులో

# వికారాబాద్ రూం కీలక పాత్ర

- వికారాబాద్ "వార్"రూం నుంచి ఓటర్లకు చైతన్యం
- వార్ రూంకు అన్నీతానై వ్యవహరించిన చామల రాఘుపతి రెడ్డి
- ప్రసాద్ కుమార్ గెలుపులో కీలకంగా వ్యహరించిన చామల రాఘుపతిరెడ్డికి అభినందనల వెల్లువ


వికారాబాద్ వార్ రూంను సందర్శించిన విష్ణుప్రసాద్,మీనాక్షి నాటరాజన్(ఫైల్).

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్05):వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపులో "వికారాబాద్ రూం "కీలకపాత్ర పోషించింది. నియోజకవర్గంలోని బూత్ లెవల్ ఏజెంట్లు,గ్రామ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,ఎస్సీ సెల్,బీసీ సెల్,మైనార్టీ సెల్,ఓసీ సెల్,మహిళ సెల్ అధ్యక్షుల ద్వారా గ్రామాల్లో ప్రతి ఓటర్‌కు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ కార్డు చేరే వేసి ఓటర్ల అభిప్రాయాలను సేకరించారు.అదే విధంగా వాట్సాఫ్‌లలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తూ వారిని చైతన్యం చేసి ఓటర్లలో మార్పు తీసుకువచ్చారు.సోషల్ మీడియాలో విసృత ప్రచారం చేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ విజయం సాధించడంలో వార్ రూం టీం కూడా విజయం సాధించింది.వికారాబాద్ పట్టణం లో వికారాబాద్ నియోజకవర్గ ఎలక్షన్ కో ఆర్డినేటర్ చామల రాఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో "వార్ రూం" ఏర్పాటు చేశారు.ఆయనతో పాటు టీం సభ్యులను ఏర్పాటుచేసుకున్నారు.వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన వార్ రూం ఏఐసిసి వార్ రూం,టిపిసిసి వార్ రూంకు అనుసంధానం చేశారు.ఏఐసిసి,టిపిసిసి వార్ రూం నుంచి వచ్చిన ఆదేశాలను పాటిస్తూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.వార్ రూంలో బిఎల్ఏ,గ్రామ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, ఎస్సీ,


వికారాబాద్ వార్ రూం టీంతో విష్ణుప్రసాద్,మీనాక్షి నాటరాజన్(ఫైల్).

బీసీ,మైనార్టీ,మహిళ,ఎస్టీ సెల్ అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారు చేయావల్సిన కార్యక్రమాల గురించి దిశానిర్ధేశం చేశారు.అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత వార్ రూం నుంచి 40 రోజుల పాటు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో విఫలమైన పథకాలను ప్రజలకు వివరించారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను కూడా సోషల్ మీడియా ద్వారా ప్రతి ఓటర్ చేరేలా కృషి చేశారు.అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రతి ఓటర్‌కు ఫోన్ చేసి కాంగ్రెస్ చేపట్టే పథకాలు,బీఆర్ఎస్ పార్టీ వైపల్యాలను ఓటర్లకు వివరించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ గెలుపు కోసం వార్ రూం టీం చాలా కష్టపడి పనిచేశారు. వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన వార్ రూంను ఏఐసిసి చేవెళ్ల పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ విష్ణుప్రసాద్,ఏఐసిసి నాయకురాలు మీనాక్షి నాటరాజన్‌ను సందర్శించారు.వార్ రూం టీం చేస్తున్న కార్యక్రమాలను మెచ్చుకుని అభినందించారు.వార్ రూం ఏర్పాటు చేసి ప్రసాద్‌కుమార్ గెలుపులో కీలకపాత్ర పోషించిన చామల రాఘుపతిరెడ్డిని ఏఐసిసి,టిపిసిసి నుంచి అభినంధించారు.


విష్ణుప్రసాద్‌ను సన్మానిస్తున్న చామల రాఘుపతిరెడ్డి.

## రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రకటించడంతో సంబరాలు


రేవంత్‌రెడ్డిని సీఎంగా ప్రకటించడంతో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 5): కొడంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏ.రేవంత్‌రెడ్డిని ఏఐసీసీ అధిష్టానం మంగళవారం సాయంత్రం తెలంగాణ సీఎంగా ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బొంరాస్‌పేట్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు టపాసులు పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు.



## సమస్యలను తీర్చే నాయకుడినే ప్రజలు ఆదరిస్తారు : దయానంద్ యాదవ్


పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మేడ్చల్, మేజర్ న్యూస్(డిసెంబర్ 5) : మేడ్చల్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిని మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటు ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే ఏకైక నాయకుడు చామకూర మల్లారెడ్డి అని కొనియాడారు. ప్రజల సమస్యలను తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించే నాయకుడినే ప్రజలు ఆదరిస్తారని ఆయన పేర్కొన్నారు. అందువ ల్లనే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిని నియోజకవర్గ ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస రాజులు పాల్గొన్నారు.

## టీఆర్అర్ గెలుపుపై మొక్కు తీర్చుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ రెడ్డి


కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): 2023 సార్వత్రిక ఎన్నికలలో పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్. టి రామ్మోహన్ రెడ్డి గెలుపొందితే కోరుకున్న మొక్కులు తీర్చుకున్నారు యువజన కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ రెడ్డి. వివరాల్లోకి వెళ్తే... పరిగి పట్టణానికి చెందిన యుచన కాంగ్రెస్ నాయకుడు తన అభిమాన నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, పరిగి ఎమ్మేల్యే డాక్టర్ టి.రాం మోహన్ రెడ్డి ఎన్నికల్లో గెలవాలని కోరుతూ దేవుడిని ప్రార్థించారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో పరిగి ఎమ్మేల్యేగా భారీ మెజారిటీ తో గెలుపొందగా మంగళ వారం పట్టణంలోని అమృతాంజనేయ దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడు తూ... తెలంగాణ ప్రజలు కోరుకున్నట్టు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని యావత్ తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నట్టుగా రేవంత్ రెడ్డి సిఎం అయ్యారని ఆనందం వ్యక్తం చేశారు. పరిగి నియోజకవర్గ పరిగి ప్రజల ఆకాంక్షల కు అనుగుణంగా రామ్మోహన్ రెడ్డిని మంత్రి హోదాలో రావాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధాంతి పాత సారథి పంతులు తనయుడు అభిరామ్ సిద్ధాంతి, హనుమంతు ముదిరాజ్, చిన్న నరసింహులు, పాలాది శ్రీనివాస్, బాదం శ్రీనివాస్, నార్మల్ డైరెక్టర్ ఫిరంగి వెంకటరామిరెడ్డి, నరేందర్, పురుషోత్తం రెడ్డి, రాఘవాపూర్ నర్సిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు హరిచందర్, నిఖిల్ రెడ్డి, విద్యాసాగర్, అర్జున్ రెడ్డి, నాగ వర్ధన్, రాంగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలు, రాజు,సురేందర్, సాయి ప్రసాద్, సతీష్తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ధారూర్ మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర ప్రారంభం


జాతరలో ప్రార్దనాలు చేసే చర్చి.

ధారూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 05):వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న క్రిస్టియన్ జాతర ప్రతిఏటా ఘనంగా జరుగుతుంది.మెథడిస్ట్ క్రిస్టియన్ జాతరకు ఈ ఏడాది 101 వ ఈ జాతర ఈ నెల మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి.ఈ నేపథ్యంలో పార్కింగ్ స్థలాన్ని స్టేషన్ ధారూర్ గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం గ్రామ సర్పంచ్ రేణుక,పంచాయతీ కార్యదర్శి రేఖ గ్రామ ప్రజల సమక్షంలో వేలం పాట వేయగా ఆ పార్కింగ్ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన నేనావత్ సోమ్లా నాయక్ రూపాయలు 100100 లకు చేజిక్కించుకున్నాడు.ఈ స్థలానికి దారి జెసిబి సహాయంతో చదును చేసి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రేఖ తెలిపారు.ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రం తో పాటు కర్ణాటక మహారాష్ట్ర కేరళ తమిళనాడు వంటి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో ఈ జాతరకు వస్తుంటారు.వారి వాహనాల నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాన్ని వేలంపాట వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సూరిబాబు,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శీనుంత దితరులు పాల్గొన్నారు.


సమావేశం నిర్వహించిన దృశ్యం.

## చేవెళ్ల ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసాని జ్ఞానేశ్వర్


ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): చేవెళ్ల ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాలే యాదయ్యని వికారాబాద్‌లోని తన ఫామ్ హౌస్‌లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాపరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ యువ నేత కాసాని వీరేష్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, వికారాబాద్ పట్టణ ప్రముఖులు సత్యనారాయణ, కిషన్ నాయక్, చిగుల్లపల్లి రమేష్, శ్రీనివాస ముదిరాజ్, నవాబ్ పేట్ మండల నాయకులు ఎక్కామిడి మల్లారెడ్డి,శివరాజ్, తెలంగాణ ముదిరాజ్ నాయకులు భిక్షపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి నాకు నియోజకవర్గ బాధ్యతను పెంచింది



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తరుణంలో తన గెలువు కోసం కష్టపడిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఖైరతాబాద్ కాంగ్రెస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే విజయారెడ్డి కార్యకర్తలకు అందరికి కృ్ఎతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజక వర్గంలోని పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గని, కాంగ్రెస్ పార్టీనే నమ్ము కున్న నాయకులు, కార్యకర్తలు తన వెంట ఉన్నారని అన్నారు. వారంతా కూడా తాను గెలవాలనే ధృ్ఎడ సంకల్పంతో పనిచేసారని అన్నారు. అలాగే ఖైరతాబాద్ నియోజక వర్గంలో పీజేర్ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తనకు మద్దతు తెలువుతూ ఓటు వేసారని అన్నారు. తద్వారా బిఆర్ఎస్, బిజెపి కి పార్టీల అభ్యర్థులకు గట్టిపోటీ ఇస్తూ నలభైఏడు వేల ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచాను అని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో పీజేర్ చేసిన సేవలను గుర్తిస్తూ, నియోజకవర్గ ఆడపడుచుగా నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించడంతో గ్రేటర్ హైదరాబాద్ లో ఏ నియోజకవర్గంలో ఏ పార్టీకి రానంత మెజార్టీ తను సాధించగలిగానని విజయారెడ్డి అన్నారు. ఓటుతో తనను ఆదరించిన ప్రతి ఒక్కరికి కృ్ఎతజ్ఞతలు తెలిపారు. అలాగే రాజకీయ నాయకులు ఎల్లప్పుడు వాళ్ల వెంట ఉన్న నాయకులను, కార్యకర్తలను నమ్ముకోవాలని అన్నారు.నాయకులను, కార్యకర్తలను నమ్ముకోలేని వారే ఎన్నికల సమయంలో సొంత మను షులను రంగంలోకి దింవుతారని, డబ్బు ప్రవాహాన్ని వాడుతూ ఇతర ప్రలోభాలకు గురిచేసి గెలుస్తారని విజయారెడ్డి ఆరోపించారు. తనకు తన కార్యకర్తలపై పూర్తి నమ్మకం ఉండడంతోనే తన కార్యకర్తల సహకారంతో ప్రజల అభిమానంతో ఎన్నికలలో ప్రత్యర్థికి గట్టిపోటీ ఇస్తూ రెండవస్థానం సాధించగలిగానని అన్నారు. మరి కొన్ని రోజులలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు కానున్న నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని నియోజకవర్గ ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గ అభివృ్ఎద్ధి పాటుపడుతానని విజయారెడ్డి అన్నారు.

# అభిమాన నాయకుడికి అభినందనల వెల్లువ







జీడిమెట్ల మేజర్ న్యూస్ : పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే కె.పి. వివేకానందను అభినందనలతో ముంచెత్తేశారు. ప్రజా నాయకుడు, అభివృ్ఎద్ధి ప్రధాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గెలువుతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని టిఆర్ఎస్ శ్రేణులు, అభిమానుల్లో గత రెండు రోజులుగా పండగ వాతావరణం నెలకొంది. మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలు కప్పి బొకేలు అందజేస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ ఎమ్మెల్యే కేపీ వివేకానందకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఏ నాయకుడికి ఇవ్వని అపూర్వ మెజార్టీని అందించి నన్ను ఆశీర్వదించారని, రానున్న ఐదేళ్ల కాలంలో మరిన్ని అభివృ్ఎద్ధి పనులు చేసుకుంటూ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. నాకు ఇంతటి భారీ మెజార్టీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజల రుణం జన్మలో తీర్చుకోలేనిదన్నారు. ఈ విజయోత్సవ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేపీ వివేకానంద గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మరో మారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగిరింది. కేపీ వివేకానంద వైపు ప్రజలు మక్కువ చూపారు. గెలువుకు కారణమైన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృ్ఎతజ్ఞతలు తెలియజేసారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన నాయకులుకు కూడా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కృ్ఎతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం 12వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద గెలువునకు సంతోషిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి, స్థానిక డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల ముఖ్య సభ్యులు, నాయకులు, యువ నాయకులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గ నూతన శాసనసభ్యునిగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డి ని మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖ వైద్యులు డాక్టర్ తుమ్మల దుర్గాప్రసాద్, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నల్లూరి ప్రసాద్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు. కొండబాల పద్మారావులు కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండారు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం సమగ్ర అభివృ్ఎద్ధి సాధిస్తుందని తెలిపారు. నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న లక్ష్మారెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు అభివృ్ఎద్ధి పనులు చేపడతారని తెలిపారు. కుల మతాలు, ప్రాంతాలకతీతంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పద్మావతి కాలనీలో కార్తీక వనభోజనాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్:ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పద్మావతి కాలనీ లో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించిన రుదభ్రిషేకం మరియు వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి విజయ రెడ్డి కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సురేఖ , ప్రభాకర్ రావు, మోహన్ రావు , పద్మజ , సరళ తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి హ్యాట్రిక్ విజయంతో శ్రీశైలంలో మొక్కు చెల్లించుకున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్



వెంగళరావునగర్, మేజర్న్యూస్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయం సాధించిన సందర్భంగా వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ శ్రీశైల క్షేత్రంలో తన మొక్కును చెల్లించుకున్నారు. ఆమె తన భర్త విజయ్ ముదిరాజ్తో కలిసి శ్రీశైలం వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులే ఆయనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాయని, ఎమ్మెల్యే గెలుపుకోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారందరికీ ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే వివేకానంద గౌడ్కు అభినందనలు తెలిపిన సగర సంఘం నాయకులు




కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో మూడవసారి విజయం సాధించిన ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ను మంగళవారం సగర సంగం అధ్యక్షులు ఆర్కే దయాసాగర్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సగర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అభివృ్ఎద్ధి విషయంలో రాజీ పడకుండా సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో ఉంటున్న వివేకానంద గౌడ్ హ్యాట్రిక్ కొట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంగం రాష్ట్ర సగర ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ చైర్మన్ ఆస్కానీ మారుతి సాగర్, జగద్గిరిగుట్ట సగర సంగం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, నాయకులు ఏ.కొండయ్య సాగర్, ఏం రామకృ్ఎష్ణ సాగర్, జి. సత్తెన్నసాగర్, డి. శ్రీరాములు సాగర్, వెంకటరమణ సాగర్, ఆంజనేయులు సాగర్, కృ్ఎష్ణ సాగర్, వెంకటేష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఒక నియంత పాలన అంతమైంది

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏళ్లపాటు సాగిన నియంత పాలన అంతమైందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసరావు, లచ్చిరెడ్డి లు మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తొలి రోజు నుంచి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన నాయకులపై వేధింపులు ప్రారంభమయ్యాయని అన్నారు. 2014 వరకు పెనంపై ఉన్న ఉద్యోగులు విశాఖ ఉక్కు కర్మాగారంలో మరిగే ఇనుములో పడ్డట్టు తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులను వేధించడంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ ఖాసిం రజ్వీ కంటే క్రూరుడని అన్నారు. సోమేశ్ కుమార్ ను ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చేసిన ఐదు నిమిషాలు కూడా ఉండకుండా తిరిగి తెలంగాణకు వచ్చి వేధింపులకు గురి చేశారని అన్నారు గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఎదుర్కొన్న మానసిక వేధింపులు ఇంకెవరు ఎదురుకోలేదని అన్నారు. పదేళ్ల నరకయాతనకు స్థిరపడిందని అన్నారు. రెవిన్యూ శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసిఆర్ అని మండిపడ్డారు. పారదర్శకత ధరణితోనే అంటూ చేసిన ప్రచారంలో నిజం లేదని ప్రభుత్వం పడిపోవడానికి ధరణే ముఖ్య కారణమని అన్నారు. సత్య హరిశ్చంద్రుడు అబద్ధం చెప్పడు కేసీఆర్ నిజం చెప్పనని ఎద్దేవా చేశారు. ఉద్యోగ సంఘం పేరుతో మంత్రిగా ఎదిగిన శ్రీనివాస్ గౌడ్ కు తెలంగాణ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన మొదటి రోజే ఉద్యోగుల హక్కుల కోసం పోరాడాల్సిందే అన్నందుకు తనపై కేసు నమోదు చేసి 14 సార్లు బదిలీలు చేశారని తీవ్ర వేధింపులకు గురి చేశారని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏర్పడ్డ ప్రభుత్వం సైతం ఉద్యోగులకు రాజ్యాంగబద్ధంగా ఒకటవ తేదీన వేతనం ఐదేళ్లకోసారి పిఆర్సి వస్తుందన్న ఆశాభావం ఉందన్నారు. ముఖ్యంగా తెలంగాణలో అత్యధిక వేతనాలు అంటూ చేస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని అన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని అదే సమయంలో ఉద్యోగుల హక్కులు సంక్షేమంపై ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.

# క్రీడాకారులకు ఇండియన్ ఆయిల్ ప్రోత్సాహం

## - ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య - పారా ఆర్చర్ శీతల్ దేవికి స్వాగతం

హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశంలోని క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఇండియన్ ఆయిల్ ముందుంటుందని ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య తెలిపారు. వరల్డ్ నెంబర్ వన్ పారా ఆర్చర్ శీతల్ దేవిని ఇండియన్ ఆయిల్ కుటుంబంలోకి స్వాగతం పలికారు. ఈ ఈవెంట్ లో శీతల్ దేవికి పదవీకాల లేఖను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ఆయిల్ దేశంలోని క్రీడా ప్రతిభకు మద్దతు ఇవ్వడంలోనూ, ప్రపంచ స్థాయి ఛాంపియన్లను ప్రోత్సహించడంలోనూ ముందుందన్నారు. శీతల్ దేవి ఇండియన్ ఆయిల్ స్పోర్టింగ్ గెలాక్సీలో షైనింగ్ స్టార్ అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి చేతులు లేని ఆర్చర్గా ఆమె ప్రయాణం మెచ్చుకోదగినదన్నారు. ఈ సందర్భంగా పారా ఆర్చర్ శీతల్ దేవి మాట్లాడుతూ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నన్ను చేర్చుకుని కొత్త శిఖరాలను అధిరోహించేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు ఇండియన్ ఆయిల్కు ధన్యవాదాలు అన్నారు. శీతల్ దేవి అచంచలమైన దృఢ సంకల్పం, అసాధారణ విజయాన్ని కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ ఉమా తులి, అమర్ జ్యోతి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత దీపా మాలిక్, ఇండియన్ ఆయిల్ ఫంక్షనల్ డైరెక్టర్లు వీ సతీష్ కుమార్, డైరెక్టర్ (మార్కెటింగ్), సుక్లా మిస్త్రీ, డైరెక్టర్ (రిఫైనరీస్), డైరెక్టర్ (ఆర్డీ హెచ్ఆర్) అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న డైరెక్టర్ (పీబీడీ) సుజోయ్ చౌదరి, డైరెక్టర్ (ఫైనాన్స్) ఎన్ సెంథిల్ కుమార్, ఐవోసీ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ వెన్నంటి నిలిచిన కార్యకర్తలకు అండగా ఉంటా : అజహరుద్దీన్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:తాను ఓడిపోయినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు మరింత ఉత్సాహంగా ఉండాల్సిన అవసరం ఉందని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నియోజక వర్గం నేత మహ్మద్ అజహరుద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజక వర్గ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ వారి తరవున నిలబడతానని అన్నారు.తాను నియోజక వర్గానికి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రజలు తనపై ఎంతో ప్రేమను, ఆదరాభిమానాలను చూపారని అన్నారు. నియోజక వర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన మాగంటి గోపినాథ్కు శుభాకాంక్షలు తెలిపారు. ఒక వైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా తాను ఓడిపోవడం బాధగా ఉందని అన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వమే ఉన్నందున ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. తనను ఓడించేందుకు అధికార పార్టీ నేతలు ధన బలంతో, అధికార బలంతో మరో పార్టీ బలంతో ఎన్నో కుట్రలు చేశారని అయినా కూడా చివరి వరకు తాను పోటీలో గట్టి పోటీ ఇచ్చానని అన్నారు. తనకు ఓట్లేసిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజక వర్గంలో జరిగిన రౌడీయిజం, గూండాయిజం ఇక సాగవని ఇకపై అలాంటి చర్యలపై తిరుగుబాటు తప్పకుండా ఉంటుందని అన్నారు. పార్టీ శ్రేణులు నిరుత్సాహపడవద్దని ఇకపై ప్రతీ కార్యకర్తకు తన భరోసా ఉంటుందని అన్నారు. తనపై నమ్మకం ఉంచి జూబ్లీహిల్స్ నియోజక వర్గ అభ్యర్థిగా అవకాశం ఇచ్చిన పీసీసీ చీఫ్ రేవంతడ్డికి, రాహుల్ గాంధీకి, ప్రియాంక గాంధీకి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ అధ్యక్షులు అందోజు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎల్.బి.నగర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా మరోసారి విజయం సాధించిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యుల నుండి అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి.దానిలో బాగంగా మంగళవారం హస్తి నాపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందోజు మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషిలో ఎటువంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై కావాలనే పార్టీ మారతారని చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని ఆయన ఖండించారు. గత 40 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి సేవలందించే సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి పార్టీ మారారని ఇక పార్టీ మారే ప్రసక్తే లేదని ఇటీవల ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికార పార్టీ ఏదైనా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే సత్తా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఉందని అందోజు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ ఏదైనా వ్యక్తి అభివృద్ధి ప్రధానమని ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు మరోమారు నిరూపించారని ఆయన అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్, ఆలయ ధర్మకర్త నారగోని శ్రీనివాస్ యాదవ్, కంచర్ల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సునీతాలక్ష్మారెడ్డిని కలిసిన నారెడ్డి నవాజ్ రెడ్డి



మేడ్చల్, మేజర్న్యూస్ (డిసెంబ ర్ 5) : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నర్సాపూర్ నియోజ కవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలుపొందిన ఉమ్మడి రాష్ట్ర మాజీ స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మంత్రి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ని ఆమె నివాసంలో మంగళవా రం మేడ్చల్ మండలం అత్వెల్లి గ్రామానికి చెందిన నారెడ్డి నవా జ్ రెడ్డి తన మిత్రుడు దొంగల విక్రం రెడ్డిలు మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న
యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 5): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దస్తగిరి మంగళవారం మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సోమశేఖర్, రామకృష్ణ, చిరు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు

## ★ రెడ్డి సంఘం నేతలు



షామిర్ పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): తెలంగాణ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి తూము కుంట మున్సిపల్ దేవర యాంజల్ రెడ్డి సంఘం అధ్యక్షుడు గూడూరు నర్సా రెడ్డి, మరియు శశిధర్ రెడ్డి,సంఘ నేతలు శుభాకాంక్ష లు తెలిపారు.తెలంగాణ ప్రజల ఆదరాభిమానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అందుకు తీవ్రంగా టిపిసిసి చీఫ్గా రేవంత్ రెడ్డి వ్యవహరించి అన్ని తానే అయి నడిపి పార్టీని గెలుపు దిశగా పయనింపజేయడంలో సక్సెస్ అయ్యారని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను ప్రజలు ఎండగట్టారని, కెసిఆర్ అవినీతిని ప్రజలకు వివరించడంలో కాంగ్రెస్ సఫలీకృతమైందన్నారు.మల్కాజిగిరి ఎంపీగా ఈ ప్రాంతం నుంచి గెలిచిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా భవిష్యత్లో మంచి రోజుల వచ్చాయని వారు ఆకాంక్షించారు.

# మంత్రి వర్గంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి చోటు ఇవ్వాలి

## ★ మండల్ బిసి అధ్యక్షుడు గోవర్ధన్ ముదిరాజ్



దోమ, మేజర్న్యూస్ (డిసెంబర్ 05): అందుకే మంత్రిగా బాధ్యతలు నిర్వహించుటకు డాక్టరేట్ చదివి అన్ని అర్హతలు కలిగిన రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి పరిగి నియోజకవర్గానికి న్యాయం చేయాలని మండల్ బిసి అధ్యక్షుడు గోవర్ధన్ ముదిరాజ్ అన్నారు. 18 ఏండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ జెండాను తన భుజాన వేసుకొని పార్టీని నడిపించిన పోరాట వీరుడు రామ్మోహన్ రెడ్డి అని అవినీతి మచ్చ లెనోడు, అందరికి అందుబాటులో ఉండే సేవ గుణం ఉండి అభివృద్ధికోసం తపించే రామ్మోహన్ రెడ్డిని మంత్రిగా చూడాలని వేల కండ్లు నిరీక్షిస్తున్నాయన్నారు.

# మహేశ్వరం ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయులు

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని మంగళవారం ఆర్కే పురం లోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టియూడబ్ల్యూజే-143 ఉపాధ్యక్షుడు తగరం సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే ( ఐ జే యూ) ఉపాధ్యక్షుడు కటకం సుభాష్ల ఆధ్వర్యంలో సబితా ఇంద్రారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఎల్బీనగర్ అధ్యక్షుడు చిత్రం సైదులు,శ్రీనివాస్, రాజు,అశోక్ గౌడ్, జయప్రకాశ్ రెడ్డి,సత్యం గౌడ్లు పాల్గొన్నారు.

# కొడంగల్ ఎమ్మెల్యే... తెలంగాణ సీఎం

**కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 5):** కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా ఈ నెల 7న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఏఐసీసీ అధిష్టానం మంగళవారం సాయంత్రం తెలంగాణ ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డిని నియమిస్తున్నట్లు ప్రకటిం చింది. తెలంగాణ రాష్ట్ర రెండో సీఎంగా రేవంత్‌రెడ్డి ఈ నెల 7న బాధ్యతలు చేపట్టనున్నారు. రెండు రోజుల పాటు చర్చించిన అధిష్టానం అందరి ఏకాభిప్రాయంతో ఈ నిర్ణయం తీసుకుంది. "రేవంత్‌రెడ్డి అనే నేను" అంటూ ప్రమాణస్వీకారం చేయనున్నారు.



**★ రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం**

1969లో మహబూబ్‌నగర్‌లోని కొండారెడ్డిపల్లిలో రేవంత్‌రెడ్డి జన్మించారు. 2006లో ఏబీవీపీ సభ్యుడు, మిడ్జిల్ జడ్పీటీసీ, 2007లో ఎమ్మెల్సీ, 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరపున కొడంగల్‌లో పోటీ చేసి గెలుపొందారు. 2017 అక్టోబరులో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2018లో కొడంగల్‌లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమితో 2019లో మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలుపొంది తన సత్తా చాటారు. 2021 జూన్‌లో టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమై కాంగ్రెస్ పార్టీని ఎలాగైనా అధికారంలోకి తేవాలనే లక్ష్యంతో ముందుకువెళ్లారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్, కామారెడ్డి రెండు స్థానంలో పోటీ చేసి కొడంగల్‌లో భారీ మెజారిటీతో విజయం సాధించారు.

**పాలమూర్ నుంచి నాడు బూర్గుల, నేడు రేవంత్ సీఎం**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యక్తికి 71 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి పదవీ వరించింది. 1952లో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మళ్లీ ఇప్పుడు 2023లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో 23 క్వింటాళ్ల పత్తి బూడిద పాలు

తాండూర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్05):షార్ట్ సర్క్యూట్ కారణంగా 23 క్వింటాళ్ల పత్తి బూడిదపాలైన సంఘటన కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.కరణ్‌కోట్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....మండల పరిధిలోని పర్వాతపూర్ గ్రామానికి చెంది న ధనసిరి నర్సింహారెడ్డి(ఉప సర్పంచ్) తచ చేనులో పండిన సుమారుగా 23 కింటల్లా పత్తిని స్టోర్ రూంలో పెట్టి సోమవారం రాత్రి 9:30 గంటలకు పడుకు న్నారు. మంగళవారం అర్ధరాత్రి అందజ రాత్రి 11:30 గంటలకు రూంలో నుండి పొగ వస్తుండగా పక్కన ఇంటి వారు వచ్చి నర్సింహ్మారెడ్డిని నిద్ర లేపగా ఆయన నిద్రలేచి పక్కన ఉన్న డ్రమ్‌లో నుండి నీళ్లు తీసుకోని మోటార్ సహాయం తో అర్పారు.ఆ తర్వాత ఫైర్ ఇంజన్ రాత్రి 01:00 గంటలకు రావడంతో మంట లను అర్పారు.అయిన ఫలితం లేకుండా పోయింది అప్పటికే పత్తి అగ్నికి ఆహు తైంది. ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగానే పత్తి కాలిపోయిందని నర్సింహ్మారెడ్డి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మధుసూధన్ రెడ్డి తెలిపారు.

## బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: వాసవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): బాలల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వాసవి అన్నారు. అల్వాల్ మచ్చ బొల్లారంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో – భేటీ పడవో కార్యక్రమంపై బాలలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాట్లాడుతూ, బాలలు తమ హక్కులను తామే సద్వినియో గం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిం చేలా తల్లితండ్రులు ప్రోత్సహించాలని కోరారు. బాలికలను చదివిస్తే మహిళా సాధికారత సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. ఇందులో బాలికలకు బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, పోక్సో చట్టం, చైల్డ్ లైన్, సఖి సెంటర్, హెల్ప్ లైన్ నంబర్ 100,181,1098,14567 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రామ కృష్ణ రాజు, ఉపాధ్యాయులు, మహిళా సాధికారత బృంద సభ్యులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించడం రాష్ట్ర ప్రజల అదృష్టం

**★ తోటకూర వజ్రేష్ యాదవ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించడం టిపిసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం వజ్రేశ్ యాదవ్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ... ఎనుముల టీపీసీసీ అధ్యక్షుడు,ఎంపీ రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా ప్రకటించడం తెలంగాణ ప్రజల అదృష్టం అని అన్నారు. టీడీపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, టీపీసీసీ చీఫ్‌గా కష్టపడి పని చేసి పార్టీని అధికారంలోకి తెచ్చారని, అటువంటి నాయకుని సేవలు గుర్తించి అధిష్టానం సరైన నిర్ణయం తీసుకుంది. సీఎంగా రేవంత్ రెడ్డి సమర్థుడని, అటువంటి నాయకుని నాయకత్వంలో ప్రజాకర్షక పాలన అందిస్తాడన్న నమ్మకాన్ని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డిని ప్రకటించడం పట్ల ఏఐసీసీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మాణిక్ రావు ఠాక్రే, డీకే శివకుమార్,కేసీ వేణుగోపాల్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మేయర్ జక్కకు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి




**మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం**

మేడిపల్లి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ జక్కా వెంకట్ రెడ్డికి 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, అంజిరెడ్డి, మహేష్, రామకృష్ణారెడ్డి, ధనుంజయ, ప్రమోద్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘనంగా మేయర్ జక్క జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి




**మేయర్ జక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ దొంతిరి హరిశంక్ రెడ్డి**

మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 05): పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ జక్క వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహిం చారు. స్థానిక నాయకులు భారీగా మేయర్ నివాసానికి చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య నాయకులు శాలువాతో సన్మానించిన పుష్ప గుచ్చం అందజేసిన శుభాకాంక్ష తెలిపారు. కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో స్థానిక నాయకులు పెద్ద ఎత్తున్న హాజరై మేయర్ జక్కను జన్మానించిన శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు అనేక మంది నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మేయర్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో నాయకులు, కార్యకర్తలతో రోజంతా కిక్కిరిసిపోయింది.

## అన్నదాతకు అయ్యప్పమాలధారణ భక్తుల సత్కారం



**అన్నదాతను సత్కరిస్తున్న అయ్యప్పమాలధారణ భక్తులు, గురుస్వాములు**

నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్పమాలధారణ గురుస్వాములు, భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మాలధారణ భక్తులకు నిత్యాన్నదానంలో భాగంగా మంగళవారం హైద్రాబాద్‌కు చెందిన హిమబింధు, రాజు దంపతులు అయ్యప్పమాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు మాలధారణ భక్తులు, గురుస్వాములతో కలిసి వారు అయ్యప్ప పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మాలధారణ భక్తులు, గురుస్వాముల ఆధ్వర్యంలో అన్నదాతలైన హిమబింధు, రాజు దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బాతుక లక్ష్మయ్య, బంటారం జంగయ్య, తుమ్మల నర్సింహ్మా, బుయ్యని మల్లేష్, శేఖర్ స్వామి, నీరటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ఎన్నికైన కసిరెడ్డికి శుభాకాంక్షలు



**ఎమ్మెల్యేగా ఎన్నికైన కసిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 05):తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డికి మంగళవారం కడ్తాల్ మండలం లోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపినట్లు కడ్తాల్ గ్రామపంచాయతి కోఆప్షన్ సభ్యులు గూడురు భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హైద్రాబాద్ గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్లో నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, కడ్తాల్ ఎంపిపి దేపావత్ కమ్లీమోత్యా నాయక్‌లతో కలిసి కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి అభినందనలు తెలిపినట్లు ఆయన వివరించారు. కసిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపినవారిలో కాంగ్రెస్ నాయకులు మోత్యానాయక్, యాదగిరిరెడ్డి, హనుమాన్ నాయక్ తదితరులు ఉన్నట్లు గూడూరు భాస్కర్‌రెడ్డి తెలిపారు.